# AIIMS Bibinagar observing Pharmacovigilance Week

## నేషనల్ ఫార్మకోవిజిలెన్స్ వీక్ వేడుక



వేడుకల్లో ప్రసంగిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ భాటియా..

బీబీనగర్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త

నేషనల్ కో-ఆర్డినేటర్ సెంటర్ ఫర్ ఫార్మా కోవిజిలెన్స్ ప్రోగ్రాం ద్వారా ప్రారంభించిన జాతీయ ఫార్మా కోవిజిలెన్స్ వీక్2021 సెప్టెంబర్ 17 నుండి సెప్టెంబర్ 23వ తేదీ వరకు మొదటి సారిగా అధికారికంగా జరుపుకునేందుకు బీబీనగర్, హైదరాబాద్ ఎయిమ్స్ లోని ప్రతికూల ప్రతిచర్యల పర్యవేక్షణ కేంద్రం చాలా గర్వంగా ఉందని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. వేడుకల్లో డా.నితిన్ జాన్ [illegible], నీరజ్ అగర్వాల్ తదితరులు పాల్గొని పలు అంశాలపై అవగాహన కల్పించారు.

***Source:** prabhata vaartha* ***Dated**: 18-09-2021*

## ప్రతికూల ఔషధ చర్యపై ఎయిమ్స్‌లో సదస్సు

బీబీనగర్, సెప్టెంబర్ 17 : బీబీనగర్ ఎయిమ్స్‌లో ప్రతికూల ఔషధాల వినియోగంపై ఫార్మకాలజీ విభాగం, డైరెక్టర్ వికాస్ భాటియా ఆధ్వర్యంలో విద్యార్థులకు, నర్సింగ్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండలంలోని బీబీనగర్ ఎయిమ్స్‌లో ప్రతికూల ఔషధాలను వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాలపై శనివారం నుంచి వారం రోజుల పాటు అవగాహన కల్పించనున్నారు. ప్రతికూల ఔషధ చర్యపై విద్యార్థులు ప్రాక్టికల్‌గా వివరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్, డిప్యూటీ నోడల్ కోఆర్డినేటర్ డాక్టర్ విశాఖ జైన్, పీఆర్వో శ్యామల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాటియా

**Source:** Namaste Telangana **Dated:** 18-09-2021

# వైద్యుల సూచన మేరకే ఔషధాలు వాడండి



మాట్లాడుతున్న డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్, న్యూస్‌టుడే: వైద్యుల సూచన మేరకు యాంటీబయాటిక్ మందులు వాడాలని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో ఫార్మకోవిజిలెన్స్ వీక్‌లో భాగంగా అడ్వర్స్ డ్రగ్ రియాక్షన్ మానిటరింగ్ సెంటర్ (ఏఎంసీ)పై కొనసాగుతున్న అవగాహన సదస్సులో శనివారం మాట్లాడారు. యాంటీబయాటిక్ మందులు త్వరితగతిన రోగాన్ని నయం చేస్తాయని చూస్తాం కానీ, వాటి వల్ల వచ్చే అవరోధాలను గ్రహించాలన్నారు. అందుకే ఈ నెల 17 నుంచి ఔషధాల వినియోగంపై వైద్యులు, నర్సులు, వైద్య విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేసి పలు సూచనలు చేస్తున్నామన్నారు. ఈ శిబిరం ఈ నెల 23 వరకు కొనసాగుతుందని చెప్పారు. డీఎస్ రాహుల్ నారంగ్, పర్యవేక్షకుడు నీరజ్ అగర్వాల్, డాక్టర్ శ్యామల, డాక్టర్ నితిన్‌జాన్, విశాఖైన్, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

**Source:** Eenadu **Dated:** 18-09-2021

Telangana Today

# Stress on rational use of medicine

STATE BUREAU
Yadadri-Bhongir

Executive Director of All India Institute of Medical Sciences (AIIMS), Bibinagar, Dr Vikas Bhatia on Saturday stressed the need for rational use of medicines and monitoring adverse reactions by the medical fraternity for safety of patients.

Inaugurating week-long programmes planned at AIIMS campus in connection with National Pharmacovigilance Week, Dr Vikas Bhatiya said that Adverse Drug Reaction Monitoring Center (AMC) of Bibinga, AIIMS, was working on imparting knowledge to the doctors on Pharmacovigilance, which was also known for patient safety measure.

19/09/2021 Telangana Pg 03

**Source:**Telangana Today **Dated:** 19-09-2021